# రచయిత్రితో ఇంటర్వ్యూ

— ఎమ్. జానకీదేవి

"మీరు మీ రచనా జీవితాన్ని ఎప్పుడు మొదలెట్టారు?" అడిగాడు ఇంటర్వ్యూ చేసే ఆయన.

సుమారు అయిదేళ్ళు అవుతుందనుకుంటాను. అప్పుడు నాకు పదిహేనేళ్ళు వయసుంటుంది." జవాబిచ్చింది రచయిత్రి

"అలాగా ఎంత అద్భుతమైన తెలివండీ మీది. పదిహేనేళ్ళకే రచయిత్రి కాగలిగారు."

"ఊఁ"

"మొదటగా అచ్చయిన మీరచన ఏదండి?"

"ఆఁ అప్పట్లో అంటే అయిదేళ్ల క్రితం పత్రికలలో కథలు చదివే అలవాటు బాగా ఉండేదండీ ఇప్పుడనుకుంటాను. నా అపురూపమయిన కాలాన్ని అలా ఎందుకు వృథా చేశానాఅని. ఇంతకూ మీకు అసలు విషయము చెప్పడం మరచిపోతున్నానుసుమండీ అబ్బా కొంచెం ఆలోచించుకోనీండి గుర్తుచేసుకుంటాను. ఆ. ఆ. జ్ఞాపకం వచ్చింది.

ఒక అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకుంటారు. నిజంగా అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకోక ద్వేషించుకుంటారటండీ. పెళ్ళయ్యాక ఎలాగు ద్వేషించుకోకతప్పదు. కనీసం పెళ్ళికి ముందయినా ప్రేమించుకోవద్దా ఆ అమ్మాయి బాగా డబ్బున్నవాళ్ళ ఏకైక కూతురు. అబ్బాయికూడా బాగా డబ్బున్నవాడే. కాని వాళ్ళ నాన్నకు రెండో కొడుకు లేక మూడో కొడుకు అనుకుంటా. సరిగా గుర్తులేదు. వాళ్ళు రోజూ కాలేజీకి వెళ్ళేవాళ్ళు ప్రేమించుకోవడంకోసం అప్పుడప్పుడు సినిమాలకి కూడా వెళ్ళేవాళ్లు ముచ్చటలాడుకోవడానికి. ఇద్దరూ డబ్బు ఉన్నవాళ్లే గనుక తల్లిదండ్రులు ఏమీ అభ్యంతరము చెప్పలేదు. ఏ ఆటంకము లేకుంటే మరి ప్రేమకు విలువ ఏముంటుంది చెప్పండి? పానకంలో పుడకల్లాగ అబ్బాయి వేలు విడిచిన మేనమామ పినతండ్రికొడుకు కూతురూ, అమ్మాయి పెత్తల్లి బావగారి బావమరది కొడుకూ రంగంలో ప్రవేశించారు

అమ్మాయి ఇంట్లో ఆ పెత్తల్లి వగైరా వగైరాగారికొడుకునిచూసి అబ్బాయిఅపోహపడ్డాడు. అతగాడు ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవటానికే వచ్చాడనుకొని పార్కుల వెంట, రోడ్ల వెంట ఒంటరిగా పిచ్చివాడిలా తిరిగి, తిరిగి ఆలోచించి, ఆలోచించి చివరకు తన ప్రేమను త్యాగం చేయడానికే నిశ్చయించుకొని, మనసులోని మాలిన్యాన్ని కడిగివేసికొని, ఆ అమ్మాయి అయినా సుఖంగా ఉండేటట్లు చూడమని భగవంతుని ప్రార్థిద్దామని ఊరి బయట ఉన్న గుడిలోనికి వెళతాడు. ఇక ఆ అమ్మాయి అబ్బాయి

వ్యంగ్య రచన

కోపంకు అతని ఇంటికి వెళ్ళి పోట్లాడతా. అబ్బాయి పేరు విడిచిన మేనమామ పిన తండ్రి కొడుకు నాథుని అబ్బాయి గదిలో అద్దం పొదిగిన పర్సులో దాచుకొని ఉండటం చూసింది. సారీ ఎక్కడో పొరపాటు చెప్పి పెట్టున్నాను కదండీ. ఓ. పొరపాట్లు అబ్బాయికి నాన్నకి ఆ ముద్దాల అమ్మాయిని రెండో అమ్మాయి చూసినట్టున్నాను కదా, చూసి ఇంటికివెళ్ళి హృదయభారాన్ని మోయ లేక ప్రక్కనే పడుకుని దిండు గట్టిగా అంతా నిస్సత్తువతో తడిసి లేచి వేడి నిట్టూర్పులు తెగి ఎత్తి, చివరకు తన సుఖాలను త్యజించి అయినా అబ్బాయి సుఖాలకు అడ్డుగా ఉండరాదని అనుకొని మనస్సులోని బాధ మరచిపోవడానికి దేవుని గుడికి వెళ్ళొద్దామనుకొని వెళ్ళింది అక్కడ అబ్బాయి అమ్మాయి కలిశారు ఒకరు నొకరు చూసుకున్నారు దగ్గరగా ఒకరు రాబోయారు కాని వారి వివేకం వారిని వెన్ను తట్టింది మనసులకు అతి ప్రాముఖ్యం మీద అణచుకొని కనీసం ఒకరినొకరు పలకరించుకోకుండానే వెళ్ళి పోయారు ఎవరిదారిన వాళ్ళు వాళ్ళ ప్రేమ అలా భగ్నమయినందుకు బాధపడుతున్నారా మీరు, నేను కూడా అలానే బాధపడ్డాను మొదట కాని అదృష్టం అనుకున్నట్లు కాలేదు మరునాడే ఇంటికి వెళ్ళే సరికి శుభలేఖల కట్టలు వాళ్ళను స్వాగతించాయి వాళ్ళు విస్తుపోయారు అప్పుడే అమ్మాయి పెళ్ళి శుభలేఖలు తయారయ్యాయా అని అబ్బాయి అప్పుడే అబ్బాయి పెళ్ళి శుభలేఖలు తయారయ్యాయా అని అమ్మాయి ఆశ్చర్యపోయి వాటిని చదువుకొని ఆనందముతో ఎగిరి గంతులేశారు ఇంతకూ వాటిలో ఏముందనుకొంటున్నారు? అబ్బాయి పేరు విడిచిన మేనమామ వగైరా, వగైరా గారి కుమారుడు, అమ్మాయి పెత్తల్లి వగైరా వగైరా గారి కొమార్తెకూ ఫలానా రోజు వివాహమని ఉంది. తరువాత ఏముందో మీరు ఊహించే

# చివరకు మిగిలేది!

—విజయశేషు

ఈ భారత రాజస కోటలో
ప్రభువులచే పాచికలాడించే
కుటిల శకును లెందరు?
దుష్ట చతుష్టయ మెవ్వరూ?
ఈ భారత మయ సభలో
దుర్యోధన పునః ప్రవేశములెన్ని?
పదవి భోగలాలసులైన
దుర్యోధన సోదరులెందరు?
ఈ భారత చదరంగంలో
స్వార్థ హింస్రోగ్రేక హస్తాలు
వేసిన ఎత్తులెన్ని?
గెలిచిన పొత్తులెన్ని?
తెంచిన పొత్తులెన్ని
ఈ భారత కురుక్షేత్రంలో
ఇప్పిరోమంటూ కుమిలి
ఆకటి కురుసేనకు ఆహుతైన
నిస్సహాయ పాండవులెందరు?
ఈ పుణ్య భారతంలో
ధన మదాంధుల క్రూర
కబంధ హస్తాలతో విసరబడ్డ
దరిద్ర నారాయణులెందరు?
వారి సవాళ్ళు గర్జిస్తే
ఈ భారతంలో మిగిలేదేమిటి?
చితికి చెదిరిన బూడిద!
కాక అనంత స్ఫూర్తితో రగిలే విప్లవం!

వుంటారు. అబ్బాయి, అమ్మాయి పెళ్ళిచేసుకుని హాయిగా, సుఖంగా వుంటారు."

"ఆహా! మీ మొదటి రచనే ఎంత బ్రహ్మాండముగా వ్రాశారండీ!"

"ఊహూ... నేను వ్రాయలేదండీ, అప్పుడు ఒక పత్రికలో ఈ కథ చదివాను. అది నా హృదయాన్ని ఎంతో కదిలించింది. దానిలో వున్న వాస్తవికతకు ఎంతో ముగ్ధురాలినయి పోయాను. వెంటనే ఆ కథను మెచ్చుకుంటూ ఉత్తరం వ్రాశాను ఆ పత్రికకు. వెంటనే ఆ ఉత్తరం అచ్చయింది. ఆ విధంగా నా మొదటి రచన పడి అచ్చులో నా పేరు చూసుకోగలిగాను."

"అలాగా. తరువాత ఏమి వ్రాశారండీ"

"ఆ రోజు ఆదివారం. కాలేజీ తొందర లేదు కదా. నెమ్మదిగా భోజనం చేస్తున్నాను మా అమ్మగారు పప్పుచారు వడ్డించారు. దాని ఘుమ, ఘుమలకు నా నాసికాపుటాలు అదిరిపోయాయంటే నమ్మండి. అంత సువాసన రావటానికి, ఆరుచికి కారణం అడిగాను మా అమ్మగారిని. ఆమె పావు గంటసేపు వర్ణించింది. తాను ఏ, ఏ పదార్థాలను ఏ, ఏ నిష్పత్తిలో ఉపయోగించిందీ, ఎంతకష్ట పడిందీను, భోజనం చేసి ఆయాసంతో వాలు కుర్చీలో కూర్చున్న నాకు ఒక ఐడియా వచ్చింది. అందరూ ఇలాగే రుచిగా పప్పుచారు చేసుకుంటుంటే ఇక దేశంలో కూరగాయల కొరత ఏలా ఉంటుంది. మా అమ్మగారు చెప్పిన పద్ధతి, అదే పప్పుచారు చేసే పద్ధతి అంతా కాగితాలపై వ్రాసి ఒక పేరున్న పత్రికకు పంపాను అచ్చయింది. ఆ విధంగా నా రెండో రచన వెలుగులోనికి వచ్చింది."

"మీ మొదటి రచనకే ప్రథమ బహుమతి వచ్చిందని విన్నాను"

"అది ఒక రహస్యం లెండి. మరి మీరు ఎవరితో అనరుకదూ, అనరులెండి నాకా నమ్మకం ఉంది. ఒకసారి ఒక ప్రముఖ పత్రిక కథలపోటీ పెట్టారు. నేనుకూడా ఒక కథ పంపాలనుకున్నాను. నేను బహుమతి కథలతో పాటు ఆ రచయితల, రచయిత్రుల పరిచయాలు కూడా చదువుతాను. ఎక్కువగా కొత్త రచయిత (త్రి) ల మొదటి రచనలకే బహుమతులు రావడం కనిపెట్టాను. అందుకే అదృష్టం ఉంటే నాకుకూడా రావచ్చు అనుకున్నాను. నిజంగా అదృష్టం ఉండే వచ్చింది సుమండీ. ఆసారి పోటీకి కథలు చాలా వచ్చాయట, అన్నీ గాలించి చివరకు మూడు కథలను వడగట్టారట న్యాయనిర్ణేతలు ముగ్గురు. ముగ్గురు మూడు కథలను ఎన్నుకుని ఎవరికి వారు తాము నిర్ణయించిన కథకే ప్రథమ బహుమతి రావాలని పట్టుబట్టారట అందులో ఎవరిని కాదనటానికి వీలులేదు అప్పుడు ఎడిటర్ కు ఏమి చేయాలో తోచలేదు

కొంతసేపు ఆలోచించి, చివరకు వాళ్ళ ముగ్గురికి రాజీ కుదిర్చి తన ఐదేండ్ల చిన్నారి కొడుకును మూడు కథల్లోంచి ఒకటి తీయమన్నాడట మూడు కథలు ఒక చోట పెట్టి. ఆ బాబు చాలా తెలివికలవాడట పెద్దవుతే మినిష్టర్ అయ్యేంత బుర్ర వుందట. అతను సరాసరి వెళ్ళి ఆ మూడు కథలను కన్నెత్తికూడా చూడకుండా ప్రక్కనే వాళ్ళందరూ చదివి పడేసిన కాగితాల కట్టలలోని ఒక కథ తెచ్చి తండ్రి చేతిలో పెట్టి తుర్రున వెళ్ళి పోయాడట.

"సరే, ఆ కథకే ప్రథమ బహుమతి ఈయండి" అన్నారట ఆ ముగ్గురు పెద్ద మనుష్యులు ముక్తకంఠముతో.

ఎడిటర్ ఇంకొంచెం ఆలోచించి ఆకథకు ప్రథమ బహుమతి, ఆ మూడు కథలకు కన్సొలేషన్ బహుమతులు ఇచ్చాడు. ఇంతకూ ఆ కథ నాదే సుమండీ ఆ విధంగా మొదటి బహుమతి మొదటి కథతో అందుకున్నాను. చూడండి, అదృష్ట వంతులను చెడగొట్టేవాళ్ళు లేరు కదండీ. ఈ సంగతి

ఎడిటర్ గారు నాకు వ్రాశారు లెండి.

"ప్రథమ బహుమతి కథ ఏమి బాగులేదు. ఆ కన్సోలేషన్ బహుమతులే చాలా బాగున్నాయి. వాటికి మొదటి బహుమతి ఇవ్వవలసింది" అని అసంఖ్యాకమైన ఉత్తరాలు పాఠకుల వద్దనుండి పత్రికకు వచ్చాయనుకోండి అది వేరే విషయం."

"తరువాత మీ కథలు ఏ విధంగా ప్రచురింప బడ్డాయి ?"

"ఒక చిన్న కిటుకు ఉంది చూశారు. ఒక పెద్ద పత్రికలో ప్రథమ బహుమతి వచ్చింది అంటే ఇక ఆ రచయిత(త్రి)ల అదృష్టం పండినట్టే అనుకోండి. ఇక వాళ్ళు ఏది వ్రాసి పంపినా తక్కున అచ్చువ్వాల్సిందే. సరే తరువాత...

మా స్నేహితురాలు ఉండేదిలెండి. దానికి నన్ను చూశాక తను కూడా రచయిత్రి కావాలనే అభిలాష కలిగింది. ఏవో తోచిన ముక్కలు నాలుగు అడ్డదిడ్డంగా వ్రాసి ఓ పత్రికకు పంపింది. అడ్డమైన వాళ్ళు వ్రాసేదంతా ప్రచురిస్తే ఇక ఆ పత్రికకు విలువ ఏముంటుంది చెప్పండి ? వెంటనే త్రిప్పి పంపారు. అలాగ నాలుగయిదు పత్రికల నుండి తిరిగొచ్చాక ఏడుపు మొఖంతో, నా వద్దకు వచ్చి బతిమాలింది ఆ కథలో ఏ లోటు ఉందో సరిచేయమని. "నాకు తీరిక లేదే" అన్నాను "ఎప్పుడో నీకు తీరిగ్గా ఉన్నప్పుడు సరిచేసి నీ పేరుతోనే పత్రిక్కు పంపులే పోనీ, ఎవరి పేరుతో నయితేనేం, నా కథ అచ్చువుతే చాలులే." అని నా వద్ద పడవేసి పోయింది. ఆ స్త్రీపాత్రలు లేని యిల్లాలు, తన కొడుకును ఆ స్త్రీవున్న వాళ్ళకు పెంపకం యిచ్చి, "ఎవరి కొడుగ్గా పెరిగితే నేమి? తన కొడుకు సుఖపడితే అంతేచాలు" అనుకున్నట్లుగా వుంది దాని ధోరణి. ఇక తకూ దాని కథ సరిచేసేటంత ఓపిక నాకు ఎక్కడిది చెప్పండి ? ఏదో అది ఏడుస్తుందని పోస్ట్ చేశాను అలాగే నా పేరుతో. ఆశ్చర్యం సుమండీ.... ఆ కథ వెంటనే పడింది పత్రికలో ! అంతకు ముందు నా స్నేహితురాలు పంపినపుడు ఆ కథను త్రిప్పిపంపిన పత్రికే

## తీగలాగితే

ఫ్లారిడాలోని హోమ్‌స్టెడ్ నగరం శివార్లలో జరిగిన కారు ప్రమాదాన్ని పరిశీలించడానికి వెళ్లిన పోలీసులకి పెద్దఎత్తున మారిజానా లభ్యమైందట. నగర శివార్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వాన్ బాగా దెబ్బతిందట. విచారణ జరపడానికి వచ్చిన పోలీసులు వాన్‌లో ఏముందని డ్రైవర్ని అడగ్గా ఫర్నిచర్ అన్నాట్ట. అనుమానం వచ్చి చూడగా 2.5 టన్నుల మారిజానా వుందట దీని ఖరీదు రెండు మిలియన్ డాలర్లట.

## రికార్డు

అమెరికాకి చెందిన రోగెర్ గై ఇంగ్లీష్ అన్న ఒక వ్యాపారి వరసగా 12 రోజులు నిద్రపోకుండా వుండి ప్రపంచ రికార్డు స్థాపించాడట. లోగడ రికార్డు 11 రోజుల 17 గంటల 55 నిమిషాలట.

సేకరణ : వసంత

సుమండి అది

"మీ భర్తగారు మీ రచనా వ్యాసంగానికి ఏ విధముగా తోడ్పడుతుంటారుచెప్పండి?"

"ఆయన సహాయమే లేకపోతే నేను యింతదాన్ని ఎలా అయ్యేదాన్ని. ఆయన చాలా ఉత్తములు. నా రచనోత్పత్తికి మూలాధారాలు ఆయన సమకూర్చినవే. ప్రతి నెలా జీతం రాగానే ఇంట్లోకి కావలసిన సరకులతో బాటు, దస్తా తెల్ల కాగితాలు, ఒక ఇంక్ బుడ్డి, రెండు మూడు రూపాయల తపాలా బిళ్ళలు. కవర్లూ తెస్తారు. అన్నట్లు మరిచాను సుమండీ రెండు రూపాయల కార్డులుకూడా తెస్తారు ఎప్పుడో ఆర్నెల్లకోసారి నా కథ పడుతుందనుకోండి. తన స్నేహితులకు, ఆఫీసులోని వాళ్ళకు, బంధువులకు, అందరికీ నా కథ పడ్డట్లు ప్రచారం చేసి వాళ్ళందరూ ఆ పత్రిక కొనేలా చేస్తారు. ఆ విధంగా ఆ పత్రిక సేల్ పెంచుతారు. తర్వాత రక, రకాల పేర్లతో, నా కథను మెచ్చుకుంటూ అందులోని పాత్రలను ఎత్తి చూపుతూ, వాటి గుణగణాలను వర్ణిస్తూ, ఆ కథవలన ఆ పత్రికకే విలువ పెరిగినట్లు, ఇక అలాంటి రచయిత్రుల రచనలనే ప్రచురించమంటూ ఎన్నెన్నో కార్డులు ఆ పత్రికకు వ్రాస్తారు."

"యువ రచయితలకు, రచయిత్రులకు మీ రివ్వగలిగే సందేశం?"

"నా దృష్టిలో మనం ఎంత ఫార్ వర్డ్‌గా వున్నా మన పూర్వీకులను మరచిపోరాదండీ! వారి అడుగు జాడలలో నడుచుకోవాలని అంటాను. నాకు పూర్వ రచయిత లంటే చాలా అభిమానం. పూర్వం అంటే మరీ పూర్వం కాదనుకోండి. ఒక దశాబ్దం లేక, ఒకటి, రెండు సంవత్సరాలకు ముందు వాళ్ళయినాసరే. నేను ఒక నవల కాని, కథ కాని వాళ్ళవి చదువుతా ననుకోండి. అందులో ఇంపార్టెంట్ అయిన వర్ణనలు వగైరా నా నోట్ బుక్ లో వ్రాసుకుంటాను. నేను ఏదయినా కథ వ్రాసేటప్పుడు అవి ఉపయోగించుకుంటాను. అందువలన నేను ఆలోచించకుండా అవుతుంది. తరువాత పూర్వ రచయిత(త్రి)ల అడుగు జాడలలో నడిచినట్లుంటుంది. నిజం చెప్పాలంటే నాకు నా కథలలో పేర్లు కూడా ఆలోచించే ఓపిక వుండదు సుమండీ! ఏ ప్రసిద్ధ రచయితో వ్రాసిన వాటి నుండి పేర్లు తీసుకుంటాను. ఒక్కోసారి నేను వ్రాసే కథంతా ప్రఖ్యాత రచయితల రచనా భాగాలతోనే నిండిపోతుంది. దానికి మాత్రం ఎంత నేర్పు కావాలి సుమండీ. మరి అంగట్లో ఎన్నో రకాల పూలకుప్పలు ఉంటాయి. వాటిలో నుండి అన్నీ సమపాళ్ళుగా తీసుకుని అందమైన మాలగా తయారుచేయడం కూడా ఒక కళే కదండి మరి! సరే ఆ కథను చదివిన పాఠకులు, "ఎక్కడో చదివినట్లు ఉంది" అనుకున్నారు గాని, ఎక్కడో మాత్రం వాళ్లు గుర్తు పట్టలేకపోయారులెండి. అవును ఎలా పడతారు. ఒక వాక్యం ఒక దాంట్లోది అవుతే ఇంకో వాక్యం ఇంకో దాంట్లోది ఆయె."

"ఇక వెళ్ళొస్తానండి. భావి రచయిత (త్రి) లకు మీరు ఎన్నో ఉపయోగకరమైన విషయాలు తెలిపారండి. ఇది చదివిన ప్రతి పాఠకుడు ఒక రచయిత అయ్యే అవకాశం ఉంది సుమండీ. వాళ్ళంతా మీకు తమ కృతజ్ఞతలు తెల్పుకుంటారులెండి" అంటూ రచయిత్రిని అభినందిస్తూ ఇంటర్వ్యూ చేసినాయన అక్కడనుంచి మెల్లగా జారుకున్నాడు.